# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 19 | పేజీలు: 5 | వెల: రూ.4/- | ఆదివారం 7 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి






# గంగమ్మ ఒడికి గణనాథుడు

### ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం

### ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం

### హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. దారి పొడవునా చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి నీరాజనాలు పలికారు. మహాగణపతిని కడసారి చూసేందుకు జనం పోటెత్తడంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి.

అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా ముగిసింది.





## 35 లక్షలు పలికిన బాలాపూర్ గణేశుడి లడ్డూ

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)**

రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న బాలాపూర్ గణేశుడి లడ్డూ మరోసారి భారీ ధర పలికింది. గత రికార్డులను బ్రేక్‌చేస్తూ వేలం పాటలో రూ.35 లక్షలకు కర్మాన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ దక్కించుకున్నారు. ఇది గతేడాదికంటే రూ.5 లక్షలు అధికం. 2024లో ..మిగతా 2లో

# కేసీఆర్‌తో హరీశ్ రావు భేటీ

### ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో సమావేశమైన ఎమ్మెల్యే

### హాజరైన కేటీఆర్, పలువురు పార్టీ ప్రముఖులు

### కవిత రాజీనామా సహా వివిధ అంశాలపై చర్చ

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)**

బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుతో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు పార్టీ అధినేతను కలిశారు. అప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరం ప్రాజెక్టుపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక ..మిగతా 2లో



## ఐరాస సమావేశాలకు ప్రధాని మోదీ దూరం

### ట్రంప్ టారిఫ్‌లే కారణమా!

### ఈ నెల చివరిలో అమెరికాలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమవేశాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)**

అమెరికాలో జరిగే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కావడం లేదని సమాచారం. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ద్వారా తెలుస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటుందని అమెరికా భారత్‌పై అదనపు సుంకాలు విధించిన వేళ ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో భారత్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. యూఎన్ జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ సెప్టెంబర్ 9న ప్రారంభంకానుంది. ఇవి సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు కొనసాగనున్నాయి. ఇందులో సర్వసభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు జరుగుతాయి. కాగా ఈ సమావేశాల్లో బ్రెజిల్ దేశాధినేత ప్రసంగంతో సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ ..మిగతా 2లో



## రాష్ట్రాల ఆమోదంతోనే జీఎస్టీ సవరణలు

### జీఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ

### రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

### ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి

2



## ఎర్ర కోటలో భారీ చోరీ

### రూ.1.5 కోట్ల బంగారు కలశాలు మాయం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)**

దేశ రాజధానిలో భారీ చోరీ జరిగింది. ఎర్ర కోట ప్రాంగణంలో ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.1.5 కోట్ల విలువైన బంగారు కలశాలు చోరీకి గురయ్యాయి. జైన పూజారి వేషంలో వచ్చిన దొంగ బంగారు వస్తువులతో ఉడాయించినట్లు సీసీటీవీ ఫుటేజీ బయటపెట్టింది. అనుమానితుడిని గుర్తించామని, త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు చెప్పారు.

ఆగస్టు15న పార్కు వద్ద దస్లక్షన్ మహోత్సవ పేరిట జైన మతస్థులకు చెందిన 10 రోజుల ఉత్సవాలు జరుగుతున్నాయి. గత బుధవారం పూజా క్రతువు కోసం ఏర్పాట్లు జరుగుతుండగా ఈ చోరీ జరిగింది. ఓ బంగారు కలశం, 760 గ్రాముల బరువున్న బంగారు కొబ్బరికాయ, మరో 115 గ్రాముల బరువుతో వజ్రాలు, ఎమెరాల్డ్స్, రూబీలు పొదిగిన చిన్న బంగారు కలశంతో సహా విలువైన పూజా పాత్రలు మాయమయ్యాయి.

# రాష్ట్రాల ఆమోదంతోనే జీఎస్టీ సవరణలు

## జీఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ

### రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

### ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)

జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము.



సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు- తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ- కొత్త రేట్లు- సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.



# 35 లక్షలు పలికిన బాలాపూర్ గణేశుడి లడ్డూ

మొదటి పేజీ తరువాయి...

బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితికి చెందిన కొలను శంకర్ రెడ్డి రూ.30.01 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ గణేశుడి ఊరేగింపు తర్వాత గ్రామంలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించారు. ఇందులో మొత్తం 38 మంది పాల్గొన్నారు. వారిలో ఏడుగురు స్థానికేతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. లడ్డూవేలం తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా దశరథ గౌడ్ మాట్లాడుతూ.. 2019 నుంచి గత ఆరేండ్లుగా బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం ఎదురుచూస్తుండగా ఇప్పుడు లడ్డూ దక్కిందఅన్నారు. చాలా సంతోషంగా ఉందని చెప్పారు. లడ్డూ వేలానికి మొత్తం 38 మంది రూ.5 చెల్లించి తమ పేర్లను నమోదుచేసున్నారు. ఉత్సవ కమిటీ నిబంధనల మేరకు వేలంలో పాల్గొననున్న సభ్యులు ముందుగానే రూ.30.01 లక్షలు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. లడ్డూ వేలం తర్వాత హుస్సేన్‌సాగర్ వైపు గణేశుడి శోభాయత్ర సాగనుంది. బాలాపూర్ నుంచి చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, చార్మినార్, అఫ్జల్‌గంజ్, ఎంజేమార్కెట్, అబిడ్స్, లిబర్టీ చౌరస్తా మీదుగా హుస్సేన్‌సాగర్‌కు మొత్తం 16 కిలోమీటర్ల మేర యాత్ర సాగుతుంది.1980లో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి ఏర్పాటయింది. గత 31 ఏండ్లుగా లడ్డూ వేలం కొనసాగుతున్నది. 1994లో తొలిసారిగా లడ్డూ వేలం ప్రారంభించారు. తొలి ఏడాది రూ.450 ధర పలికిన లడ్డూ.. 2017లో రూ.15 లక్షలు దాటింది. 2020లో కరోనా కారణంగా బాలాపూర్ లడ్డూ వేలంపాట రద్దయింది. వేలంపాట ద్వారా వచ్చిన డబ్బును ఉత్సవ కమిటీ.. గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నది. ఇప్పటివరకు కోటి 64 లక్షల 87 వేల 970లు ఖర్చు చేసినట్లు ఉత్సవ సమితి వెల్లడించింది.కాగా, భారత్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలాపూర్ గణేశుడికి చోటు దక్కింది.

# అట్టహాసంగా పూజలు.. గణపయ్యకు వీడ్కోలు

పాపన్నపేట, ప్రతినిధి సెప్టెంబర్ 06 విశాల తెలంగాణ

కొత్తపల్లి గ్రామంలో నెలకొల్పిన భారీ 19 అడుగుల వినాయకుడిని విగ్రహాన్ని శనివారం నిమజ్జనం చేశారు. భారీ వినాయక విగ్రహం నెలకొల్పడంతో అందరీ దృష్టిని ఆకర్షించింది. శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంతో వ్యాయా ప్రయాసలకు ఓర్చి యువకులు కోరుట్ల నుండి సుమారు 200 కిలోమీటర్లు నాలుగు రోజులు శ్రమించి కొత్తపల్లికి చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ .. గ్రామ పెద్దలు సహాయ సహకారాలతో ఈ గణనాథుని నెలకొల్పడం జరిగిందని,హిందుత్వాన్ని,మన హిందూ పండగల ద్వారా హిందువుల ఐక్యతను ముందుకు తీసుకువెళ్లడం, యువతలో హైందవ ధర్మ పరిరక్షణకు పునాదులు వేయడమే తమ ధ్యేయమన్నారు .





# హామీని నిలబెట్టుకోలేకపోయా

### ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

### ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడంలో విఫలమయ్యానని ఒప్పుకున్న ట్రంప్

### అదే అత్యంత కఠినమైన సవాల్ అని వ్యాఖ్య

### పుతిన్‌తో ఉన్న సంబంధాలు కూడా ఉపయోగపడలేదని వెల్లడి

### 24 గంటల్లో యుద్ధం ఆపుతానన్న ఎన్నికల హామీపై వెనకడుగు

### వైట్‌హౌస్‌లో కాంగ్రెస్ సభ్యులతో విందులో కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)

తాను ఇచ్చిన ఒక కీలక ఎన్నికల హామీని నెరవేర్చడంలో విఫలమయ్యానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా అంగీకరించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపలేకపోయానని, అది తాను ఎదుర్కొన్న సమస్యల్లోకెల్లా అత్యంత కఠినమైనదని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో కాంగ్రెస్ సభ్యులతో ఏర్పాటు చేసిన విందు సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో తనకు సత్సంబంధాలు ఉండటం వల్ల ఈ యుద్ధాన్ని చాలా సులభంగా ఆపగలనని మొదట భావించానని, కానీ అది జరగలేదని అన్నారు. “నేను ఎన్నో యుద్ధాలను ఆపాను. కానీ అన్నింటికంటే సులభం అనుకున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధమే అత్యంత కఠినమైనదిగా మిగిలిపోయింది” అని ఆయన వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చాక ఏడు సుదీర్ఘ యుద్ధాలను ఆపానని తెలిపారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న కొన్ని అంతర్జాతీయ వివాదాలను కేవలం గంటల వ్యవధిలోనే పరిష్కరించగలిగానని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. కానీ ఉక్రెయిన్ విషయంలో మాత్రం ఆశించిన ఫలితం రాలేదని వివరించారు. గత ఏడు నెలల కాలంలో తాను చేసినంతగా ఎవరూ చేయలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఒక ఘర్షణ ముగియడం అసాధ్యమని అందరూ భావించారని, కానీ తాను రెండు గంటల్లో ముగించానని అన్నారు. కాగా, తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే కేవలం 24 గంటల్లోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని ట్రంప్ తన ప్రచారంలో పదేపదే హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, అధికారం చేపట్టినా ఈ విషయంలో చెప్పుకోదగ్గ పురోగతి కనిపించలేదు. ఇటీవలే ఆగస్టులో చరిత్రాత్మక అలస్కా సదస్సులో ఇరు పక్షాలతో చర్చలు జరిపినా, ఎలాంటి అధికారిక ఒప్పందం కుదరకపోవడం గమనార్హం.




# ఐరాస సమావేశాలకు ప్రధాని మోదీ దూరం

మొదటి పేజీ తరువాయి...

నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ ఉన్నత స్థాయి జనరల్ చర్చకు, వక్తల సవరించిన తాత్కాలిక జాబితాను శుక్రవారం విడుదల చేసింది. దాని ప్రకారం భారతదేశానికి ఒక 'మంత్రి' ప్రాతినిధ్యం వహిస్తారని ఉంది. దీంతో ప్రధాని మోదీ యూఎన్ సమావేశాలకు దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది.

జులైలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ప్రకారం, మోదీ సెప్టెంబర్ 26న జనరల్ డిబేట్‌లో ప్రసంగించాల్సి ఉంది. అయితే సెప్టెంబర్ 27న మోదీ స్థానంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రసంగించనున్నారని సమాచారం. ఇది తుది షెడ్యూల్ కానందున యూఎన్ సమావేశాల ప్రారంభానికి ముందు కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. కాగా ఈ సమావేశాల్లో చైనా, ఇజ్రాయెల్,పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాధినేతలు సెప్టెంబర్ 26న ప్రసంగించనున్నారు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఏటా సెప్టెంబర్‌లో ఉన్నత స్థాయి సమావేశాలు ప్రారంభమౌతాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 22న ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడం అనే సమావేశంతో ఈ సెషన్ ప్రారంభమౌతుంది. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ద్వైపాక్షిక సమావేశం కోసం మోదీ అమెరికాకు వెళ్లారు. వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ భేటీ అయ్యారు.

ఎస్‌సీఓ సదస్సులో ముగ్గురు దేశాధినేతలు

రష్యా నుంచి భారత్ అధికంగా చమురు దిగుమతి చేసుకుంటోందని ట్రంప్ భారత్‌పై 50శాతం సుంకాలు విధించారు. దీంతో కొద్దికాలంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజాగా షాంఘై శిఖరాగ్ర సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యారు. ఎస్‌సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ప్రధాని మోదీ పాల్గొన్నారు. దీనిపై ట్రంప్ స్పందించారు. తమ దేశంపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ఆరోపించారు.

ఇదిలా ఉండగా రష్యా అధ్యక్షుడు అమెరికా విధిస్తున్న సుంకాల గురించి తాజాగా ప్రస్తావించారు. భారత్, చైనా వంటి దేశాలపై సుంకాల పేరుతో చర్యలు తీసుకోవడం కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని వివర్శించారు. ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులను అణగదొక్కడానికి, ట్రంప్ సర్కార్ ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తోందని ఆరోపించారు. చైనాలో జరిగిన సైనిక కవాతులో పాల్గొన్న పుతిన్ అనంతరం మీడియాతో మాట్లాడారు.

# కేసీఆర్‌తో హరీశ్ రావు భేటీ

మొదటి పేజీ తరువాయి...

సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం వంటి అంశాలపై వీరు చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల హరీశ్ రావుపై కవిత సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే.

### నాపై కావాలని దుష్ప్రచారం

తనపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తన రాజకీయ జీవితం తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకంలాంటిదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.


# త్వరలోనే భారత్‌కు నీరవ్ మోదీ, మాల్యా!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)

వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను దేశానికి రప్పించే ప్రయత్నాలను భారత్ ముమ్మరం చేసింది. ముఖ్యంగా విజయ్ మాల్యా, నీరవ్ మోదీ వంటి వారి అప్పగింత ప్రక్రియను వేగవంతం చేసేందుకు సరికొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. అవసరమైతే ఢిల్లీలోని తీహార్ జైలులోనే వారికోసం అత్యంత భద్రతతో కూడిన 'ప్రత్యేక ఎన్‌క్లేవ్' (ప్రత్యేక విభాగం) నిర్మిస్తామని యూకే అధికారులకు హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే బ్రిటన్‌కు చెందిన క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ (సీపీఎస్) బృందం ఇటీవల తీహార్ జైలును సందర్శించి ఇక్కడి పరిస్థితులను పరిశీలించింది.

భారత జైళ్లలో సరైన వసతులు, భద్రత ఉండవని, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని గతంలో యూకే కోర్టులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇదే కారణంగా నిందితుల అప్పగింత అభ్యర్థనలను తిరస్కరించిన సందర్భాలు ఉన్నాయి. ఈ అడ్డంకిని తొలగించేందుకే భారత అధికారులు ఈ కొత్త ప్రతిపాదనతో ముందుకొచ్చారు. తీహార్ జైలు సందర్శనకు వచ్చిన యూకే బృందం ఇక్కడి హై-సెక్యూరిటీ వార్డును క్షుణ్ణంగా పరిశీలించి, కొందరు ఖైదీలతో కూడా మాట్లాడినట్లు సమాచారం.

అప్పగింత ఒప్పందం కింద భారత్‌కు తీసుకొచ్చే




నేరగాళ్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, వారికి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భారత అధికారులు స్పష్టం చేశారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని, న్యాయమైన విచారణ జరుపుతామని యూకే బృందానికి భరోసా ఇచ్చారు. ఈ చర్యల ద్వారా యూకే కోర్టుల సందేహాలను నివృత్తి చేసి, అప్పగింత ప్రక్రియను సాఫీగా ముందుకు తీసుకెళ్లవచ్చని భారత్ ఆశిస్తోంది.

ప్రస్తుతం భారత్ తరఫున వివిధ దేశాల్లో సుమారు 178 అప్పగింత అభ్యర్థనలు పెండింగ్‌లో ఉండగా, వాటిలో దాదాపు 20 ఒక్క యూకేలోనే ఉన్నాయి. వీటిలో విజయ్ మాల్యా, నీరవ్ మోదీ కేసులే అత్యంత కీలకమైనవి. కింగ్‌ఫిషర్ అధినేత విజయ్ మాల్యా సుమారు రూ. 9,000 కోట్లు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు సంబంధించి రూ. 13,800 కోట్ల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరిద్దరి అప్పగింతకు యూకే కోర్టులు అంగీకరించినప్పటికీ, కొన్ని న్యాయపరమైన కారణాలతో ప్రక్రియ ఆలస్యమవుతోంది.

# ప్రశాంతంగా వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలి

### యువత ప్రతిభాపాటవాలను అలవర్చుకొని సన్మార్గంలో సమాజ హితం కోసం పని చేయాలి....

### డీసీపీ రాజామహేంద్ర నాయక్



ఏసీ రెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్స్ వినాయక మండపం లో పూజలో పాల్గొన్న డీసీపీ రాజామహేంద్ర నాయక్

జనగామ, సెప్టెంబర్ 06 (నమస్తే ఉదయం): గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రజలందరూ ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఐక్యంగా నిమజ్జన కార్యక్రమాలను జరుపుకోవాలని నేటి సమాజ పరిస్థితులలో యువత పెడ ధోరణిలకు చెడు అలవాట్లు వ్యసనాలకు పోకుండా చదువు క్రీడలు వ్యాయామం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచి ఉన్నతమైన మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని వరంగల్ వెస్ట్ జోన్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజామహేంద్ర నాయక్ యువతను,ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జనగామ పట్టణంలోని ఐదో వార్డు డబుల్ బెడ్ రూమ్ ఎసిరెడ్డి నగర్ కాలనీలో గణేష్ నిమజ్జన ఉత్సవాలలో పూజ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల ఉత్సవాలు కులాలకు అతీతంగా మతాల కు అతీతంగా తొమ్మిది రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటలతో పాటలతో నవరాత్రుల ఉత్సవాలు ప్రజలందరూ జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా మద్యం సేవించి ఎలాంటి ఘర్షణలు పెట్టుకోరాదని ప్రజలందరూ నిమజ్జన సందర్భంగా చెరువుల వద్ద కుంటల వద్ద చిన్న పిల్లలను చెరువుల వద్దకు తీసుకు వెళ్ళకుండ తగు జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. ఆయనతోపాటు జనగామ టౌన్ సిఐ దామోదర్ రెడ్డి ఎస్సైలు రాజేష్ చెన్నకేశవులు ఏసీ రెడ్డి నగర్ కాలనీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్ బూడిది ప్రశాంత్, పాము బిక్షపతి, ధరావత్ మహేందర్ రాగల్ల అంజయ్య, మారబోయిన శివ, తాంద్ర రాజు ఆత్కూరి ఎల్లయ్య, బూడిది సంపత్, కర్రె గౌతమ్, భాస్కర్ కళ్యాణ్, ఉప్పలయ్య, పందిళ్ళ కళ్యాణి,తాళ్లపల్లి అనిత, పల్లె లలిత బూడిది అంజమ్మ, బిట్ల లక్ష్మి, విజయ అశోక్ బాలకృష్ణ, మదన్ కుమార్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



కొబ్బరికాయ కొట్టి వినాయక నిమజ్జనం ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, డీసీపీ

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

### ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, సెప్టెంబర్ 06 (నమస్తే ఉదయం): తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. నెల్లుట్ల చెరువులో జరుగుతున్న వినాయక నిమజ్జన తీరును అలాగే వివిధ శాఖల ద్వారా చేసిన ఏర్పాట్లను డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ కుమార్ లతో కలిసి శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు ముందుగా కలెక్టర్... నిమజ్జనం కోసం తీసుకొచ్చిన గణనాధునికి పూజలు చేయడం తోపాటు....నిమజ్జనం జరిగే తీరును స్వయం గా పరిశీలించి.. సిబ్బంది కి పలు సూచనలు జారీ చేసారు.నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.పోలీస్, విద్యుత్, వైద్య, మున్సిపల్, అగ్నిమాపకశాఖ అధికారులు నిమజ్జన పూర్తయింతవరకు అలర్ట్ గా ఉ ఒడాలన్నారు.నిమజ్జనం కోసం 2 క్రేన్లు, 2 తేప్పులు, 25 మంది సిబ్బంది, పదిమంది గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు, ఇబ్బందులు తలెత్తకుండా నిమజ్జనం ప్రశాంతంగా జరగాలన్నారు. ఇందుకోసం కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు పలు ఆదేశాలను, సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, సీఐ దామోదర్ రెడ్డి, తహసీల్దార్ ఉస్సేన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో రూ.1,56వేలు పలికిన వినాయక లడ్డు

### లడ్డూను దక్కించుకున్న మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి అనితా శ్రీనివాస్ రెడ్డి



వేలంలో లడ్డు కవసం చేసుకుని శిరస్సుపై పెట్టుకున్న శ్రీనివాసరెడ్డి

గద్వాల టౌన్, సెప్టెంబర్ 6(నమస్తే ఉదయం) గద్వాల మున్సిపల్ పరిధిలోని భీంనగర్ లోగల శ్రీభీమాలింగేశ్వర ఆలయం వద్ద రెవెన్యూ కాలనీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జరిగిన వినాయక లడ్డూ వేలం పాట నేపథ్యంలో 16వ వార్డు మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి అనితా శ్రీనివాస్ రెడ్డి దంపతులు లడ్డూ ను కైవసం చేసుకున్నారు. 1,56 వేల రూపాయలకు లడ్డూను కొనుగోలు చేశా రు. గత 9 రోజులుగా జరుగుతున్న వినా యక ఉత్సవాల సందర్భంగా రెవెన్యూ కాలనీలో నిమజ్జనం పురస్కరించుకొని లడ్డూ వేలం పాట వేశారు. ఈ సందర్భంగా గణనాథుడి లడ్డు వేలం పాటలో 16వ వార్డు మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి అనితా శ్రీనివాస్ రెడ్డి రూ. 1,56వేల లడ్డూను కైవసం చేసు కున్నారు. మరో లడ్డును రామలింగేశ్వర కాంప్లే రూ.1,0,1000 తో లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. వేలంపాటలో దక్కించుకున్న లడ్డూను 16వ వార్డు కౌన్సి లర్ అనితా శ్రీనివాస్ రెడ్డి, రామలింగేశ్వర కాంప్లే కుటుంబ సభ్యులకు గణేష్ మం డప నిర్వాహకులు లడ్డూను అందజేసి ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందజేశారు.


## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న దేవన్న

### అవార్డు అందుకున్న దేవన్నను సన్మానించిన కొత్తకోట పట్టణ యోగ సభ్యులు



ఉత్తమ అవార్డు అందుకున్న దేవన్నను శాలువాతో సత్కరిస్తున్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం) కొత్తకోట మండలం అప్పరాల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న దేవన్న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. శుక్రవారం హైదరాబాదులోని శిల్పా రామంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల మహెూత్సవ కార్యక్ర మంలో విద్యాశాఖ కమిషనర్ యోగి తరానా చేతుల మీదుగా దేవన్న అవార్డు అందు కున్నారు. మండలంలోని అపరాల గ్రామంలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా దేవన్న పని చేస్తు న్నారు. ఈ సందర్భంగా కొత్తకోట పట్టణంలో మా వందేమాతరం యోగ టీం సభ్యులు ఉపాధ్యాయుడు దేవన్న సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం ఖాయం: ఎమ్మెల్యే జిఎంఆర్

### కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

కొత్తకోట, సెప్టెంబర్ 6(నమస్తే ఉదయం): దేవరకద్ర ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డినియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలోబి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తకోట మున్సిపాలిటీ 2వ వార్డ్ ఇంచార్జ్ ముంత బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గద్వాల రవి, మూల బాలరాజు, గద్వాల జనార్ధన్, గద్వాల శంకర్, అజీమ్, ఖలీల్, చెన్న రాయుడు, రషీద్, గౌనికాడి కురుమన్న, రాజు 20 మంది, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కడువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రతిభ చాటిన కొత్తకోట పట్టణ

### గాడ్స్ ఆన్ వారియర్స్



కొత్తకోట, సెప్టెంబర్ 6 ( నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణంలోని వనపర్తి రోడ్ భవాని సేవ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు గణనాథుడు ముందర గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థిలతో అద్భుతమైన కరాటే విన్యాసాలు చేయడం జరిగింది. విద్యార్థి విద్యార్థులు అద్భుతమైన విన్యాసాలకు చూసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ జి హరీష్ యాదవ్ జాఫర్ సాదిక్ ఇంతియాజ్ శాలువాలతో సత్కరించారు. మా కరాటే అకాడమీ తరఫున అవకాశం ఇచ్చిన భవాని సేవ గణేష్ కమిటీ ఉత్సవ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యాపారంగంలో పెట్టుబడులకు దుబాయ్ భూతల స్వర్గం

### ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో దుబాయ్ నగర నిర్మాణాన్ని మార్గదర్శిగా తీసుకుంటాం

### నారెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)హైటెక్ సిటీలోని అవాసా హెూటల్ లో అమాజా రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక దుబాయ్ ప్రాపర్టీ ఈవెంట్ ను నారెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ప్రసిద్ధ రాజకీయ జ్యోతిష్యశాస్త్రవేత్త, డా. వినీత్ భట్ ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణ రంగంలో హైదరాబాద్ వాసులు ఇప్పుడు దుబాయి లో కూడా పెట్టుబడులు పెట్టొచ్చు, నిర్మాణరంగంలో రిజిస్ట్రేషన్ లు కూడా ప్రారంభం అయ్యాయని, ప్రపంచానికి నిర్మాణ రంగంలో తలమానికం దుబాయ్ ఉందని, నిర్మాణరంగంలో హైదరాబాద్ కూడా దుబాయ్ తో పోటీపడుతున్నారు. వ్యాపార, నిర్మాణరంగంలో నూతన ఒరవడిలో సృష్టించడంలో దుబాయ్ ముందుంది అన్నారు. ఎగ్జిబిటర్లను కలుసుకొని దుబాయ్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్లలో ఉన్న అవకాశాలు, తాజా గోల్డెన్ వీసా విధానాలు, తెలంగాణ, దుబాయ్ రియల్ ఎస్టేట్ రంగాల పరస్పర అభివృద్ధి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమాజా దుబాయ్ ప్రాపర్టీ షో సభ్యులు, జాయెద్ అలీ, సుల్తాన్, మహమ్మద్ అబ్దుల్లా, నౌర్సినే కెబికయే, ఆయా దెర్రాడ్జ్, అబ్దుల్ మజీద్ తెక్కట్, అబాంబ్ యూస్సేఫ్, అమిన్ ఇబ్రహీం, అనిల్ కుమార్ నాయుడు సుంకర, శ్రీరంగం అర్బన్ సిఎఫ్ఓ పులి నాగరాజు, అంబటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకేనా జీవితం అంకితం

## గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ సరిత

### అట్టహాసంగా నిరాడంబరంగా సరిత జన్మదిన వేడుకలు

### సరిత జన్మదిన సందర్భంగా రక్తదాన, అన్నదాన, కేక్ కటింగ్ కార్యక్రమాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్6(నమస్తే ఉదయం)జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత జన్మదినం పురస్కరించుకొని శనివారం జమ్మిచేడు జమ్ములమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీజమ్ములమ్మ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్,యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ఆమె ప్రారంభించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.అదే విధంగా జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు కాంగ్రెస్ పార్టీ సరిత జన్మదిన సందర్భంగా 23వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ డిటిడిసి అనిత నర్సింహులు అధ్వర్యంలో రోగులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ జన్మదిన సందర్భంగా జిల్లా,తాలుకా,పట్టణ, మండల,గ్రామ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్, యువజన, మహిళా, విద్యార్థి విభాగాల వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, శ్రేయోభిలాషిలు పుస్తకాలు, పెన్నులు,



నడిగడ్డ ప్రజల దేవత జమ్మలమను దర్శించుకున్న సరిత



సరిత జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు రాజారెడ్డి, రాముడు



గద్వాల కాంగ్రెస్ ఇంచార్జ్ సరితతో సీనియర్ నాయకులు రాజారెడ్డి

పెన్సిళ్ళు,పూల మొక్కలు బహుకరించి సరితమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ రాజారెడ్డి, అనంతపురం రాముడు, గంజిపేట్ శంకర్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,మహ్మద్ ఇసాక్,భాస్కర్ యాదవ్,జమ్మిచేడు ఆనంద్,డిటిడిసి నర్సింహులు, ధరూర్ రవి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, బాలకృష్ణ, డి.ఆర్.శ్రీధర్, పటేల్ శ్రీనివాసులు, రాఘవేంద్ర రెడ్డి, మహానంది రెడ్డి, ప్రకాశ్,ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు.



సరిత జన్మదిన సందర్భంగా ఖడ్గం అందజేసిన అభిమానులు

# సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






### అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు

### లిఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6(నమస్తే ఉదయం)రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. శనివారం గద్వాల పట్టణ సమీపంలోని దౌదర్పల్లి దగ్గర నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ళను మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ చేతుల మీదుగా గృహప్రవేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలలో నిరుపేదలకు ఇల్లు కట్టించాలని తపన ఆనాటి ప్రభుత్వానికి లేదని ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 3,500 మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి ఇంటికి ఐదు లక్షల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల మందికి ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని అన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 9 కోట్లు మంజూరు చేశామని వాటి ద్వారా ఇల్లు నిర్మించుకుంటారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలని తలంపుతో వారికి అనేక విధాలుగా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల విద్యుత్తు 500 గ్యాస్ సబ్సిడీ సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీ కొరకు 21 వేల కోట్లు ఖర్చు చేశామని రైతులకు వరి పండిస్తే 500 బోనస్ అందజేసినట్లు తెలిపారు. అలాగే రైతు భరోసా ప్రతి పంటకు ఇస్తున్నామని తెలిపారు. ధరణితో ఇబ్బందులు పడకుండా భూభారతి ప్రవేశపెట్టి రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జిపిఓ కేటాయించినట్లు ప్రతి మండలానికి 20 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించినట్లు మంత్రి తెలిపారు. ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రిచే ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందాలనే తలంపుతో మంత్రి శ్రీనివాసులు రెడ్డి కృషి చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పేదవారి సంక్షేమ పథకాలు ఆగరాదని ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆనాడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా అనేకమంది రైతులకు మహిళా సంఘాలకు రుణాలు అందుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశాలు చేసుకున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... గత పది సంవత్సరాల కాలంలో పేదలకు ఎలాంటి ఇల్లు నిర్మించలేదని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. అలాగే విద్య ప్రతి ఒక్కరికి అందాలని 22,500 కోట్లతో ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఏళ్ళు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మహిళను కోటీశ్వరుడు గా చేసేందుకు వారికి పెట్రోల్ బంకులు ఇంకా ఇతర సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ మాట్లాడుతూ రూ.75 కోట్లతో మొదటి దశ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 560 పూర్తి చేశామని రెండవ విడత 715 ఏళ్లు నిర్మించినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో స్కూల్ కమిటీ హాల్ నిర్మించినట్లు సమీపంలోనే మెడికల్ కాలేజీ నర్సింగ్ కాలేజీ ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క లబ్ధిదారు సొంత ఇంటిని వారే నివసించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన సొంత ఇంటి కల నెరవేరిందని మంత్రులకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉన్నా వారికి తప్పక ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.



ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి మొదటి విడతగా లక్ష రూపాయలు జమ చేస్తే వాటిని బ్యాంకర్లు అప్పు క్రింద జమ చేసుకుంటున్నారని దానిని పరిశీలించాలని మంత్రులకు తెలిపారు. త్వరలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అన్ని వసతులు కల్పిస్తామని మిగతా నిర్మించిన ఇళ్లను త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులందరూ కేటాయించిన గృహాలలో తప్పకుండా ఉండాలని, అద్దెకు ఇవ్వడం గానీ, అమ్ముకోవడం ఇలాంటి చర్యలకు పాల్పడితే మంజూరు నీళ్లు రద్దు చేస్తామన్నారు. అంతకుముందు మంత్రులకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన వారితో మంత్రులు, కలెక్టర్, ఎమ్మెల్యే సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది కోట్ల రూపాయల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇండ్ల రుణాల క్రింద అందజేశారు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మంత్రులు పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో అలివేలు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హనుమంతు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే దేశానికి వనరులు




ప్రదర్శన తిలకిస్తున్న విసి రాజిరెడ్డి


## ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

### మండల బెస్ట్ టీచర్‌గా రాజేశ్వరి


### వివరాలు వెల్లడించిన మండల విద్యా అధికారి, ఎస్సీ ఎస్టీ కమిషన్ స్టేట్ చైర్మన్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 6(నమస్తే ఉదయం) మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాజేశ్వరి ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట్ భూంపల్లి మండల విద్య అధికారి అంజా గౌడ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, అక్బర్ పేట్‌బి భూంపల్లి మండలం, భూంపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజేశ్వరి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 8 సంవత్సరాలలో పాఠశాలలో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 8 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 6(నమస్తే ఉదయం) విద్యార్థులు దేశానికి అపార వనరులని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన గుణాత్మక విద్యను అందించేందుకు ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. 2025 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మోజర్ల ఉద్యాన కళాశాలకు చెందిన డాక్టర్ షహనాజ్ అందుకున్న సందర్భంగా ఆయన అభినందించారు. మెరుగైన ఆవిష్కరణలతో రాష్ట్రంలోని ఉద్యానరైటంగానికి పంటల సాగు లాభసాటిగా మార్చేందుకు ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు కృషి చేయాలని కోరారు.




సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకుంటున్న షహనాజ్



గణనాథుడి పూజలో పాల్గొన్న ఇన్స్పెక్టర్ నరసింహ

## ప్రథమ పూజలు అందుకునే గణనాథుడు ప్రజలందరిని చల్లగా చూడాలి

### పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)ప్రథమ పూజలు అందుకునే గణనాథుడు ప్రజలందరిని చల్లగా చూడాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 20, 16సి వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి జగద్గిరిగుట్ట సీఐ నరసింహ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ ని, శ్రీధర్ రెడ్డిని ఇతర నాయకులను వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు . ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చాలా వరకు నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందరూ ఆ స్వామి వారిని భక్తిభావనతో ప్రశాంత వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో పాటు పది మందికి సహాయపడే విధంగా అలవర్చుకోవాలని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి, మాయ రాజయ్యగంగుల రాజి రెడ్డి,పర్వతాలు యాదవ్,చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,మాయ బాలనర్సయ్య,ఎడ్ల సంపత్ రెడ్డి,మల్లేశ్ యాదవ్,డాకురి అక్కిరెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి,శరత్ రెడ్డిసాయి,బి వి కే శ్రీకాంత్,దొడ్ల సాయిరెడ్డి, సంతోష్,సుభోద్,అవినాష్, జగన్ మోహన్ రెడ్డి,అశోక్,పవన్, వెంకట్ రెడ్డి,క్రాంతి, నవీన్ రెడ్డి,శివ, రంగా రెడ్డి,హరీష్, సాయిబాబ, సత్యప్రసాద్, స్కైలాబ్,ఉదయ్, ప్రశాంత్, రాజేంద్ర,వంశీ, వివేక్, నవీన్, భరత్,సింహ, రమణ్, షణ్ముఖ చారి రామ్ సింగ్,నిమ్మె,సాయినాథ్, లక్ష్మమ్మ యాదవ్,కవిత, సంధ్య,భూ లక్ష్మీ నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.




## గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్

### 200 మంది మహిళలచే ఘనంగా కుంకుమార్చన

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మహిళలుచే కుంకుమార్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రోజా దేవి రంగారావు ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి 200 మహిళలకు శాలువలతో సన్మాన కార్యక్రమము నిర్వహించారు. కనివిని ఎరుగని రీతిలో మహిళలకు, కాలనీవాసులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్ రావు, శ్రీధర్ రావు, చంగల్ రెడ్డి, శ్రీనివాసరావు, జలంధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుభాషిని, మంజుల, అన్నపూర్ణ, లక్ష్మి, శ్రీవాణి, కరుణ లత, ప్రతిరోజు ఎంతో ఓపికగా స్వామి వారికి సేవలు చేశారని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. అనంతరం కాలనీ భక్తులు యూత్ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులకు పూజారి కిరణ్ పంతులు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నవరాత్రుల్లో పాల్గొన్న కాలనీవాసులకు ప్రజానీకానికి భక్తులకు జె పురంధర్ రెడ్డి అధ్యక్షులు పేరుపేరునా చేతులెత్తి నమస్కారాలు తెలియజేశారు.

## మహాగణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం): విఘ్నేశ్వరుడి చల్లని చూపు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ బ్లాకు ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని (ఎన్.టీ.అర్ నగర్) మహా బలి టీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, డివిజన్ ఓబీసీ చైర్మన్ నరేష్, డివిజన్ ఉపాధ్యక్షుడు మాదారిశ్రీనివాస్, మణికంఠ, ఉదయ్ కుమార్, శ్రీకాంత్, వినోద్, హరి కృష్ణ, కార్తిక్, కన్నయ్య, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఊరేగింపులో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి







వినాయక నిమజ్జన ఊరేగింపులో బిజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, సెప్టెంబరు 6 (నమస్తే ఉదయం) : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 11 రోజులు ఘనంగా పూజలు అందుకొని నిమ్మజనానికి బయలుదేరుతున్న గణ నాధులకు శనివారం స్వాగతం పలుకుతూ అదే విధంగా మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల నుండి నివజ్జనానికి బయలుదేరుతున్నటువంటి గణనాధుల నిమజ్జన రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు చాలా కన్నుల పండుగగా వైభవంగా కొనసాగుతున్నాయి అన్నారు. అదేవిధంగా మండప నిర్వాహకులకు నిమజ్జనానికి సంబంధించి యువకులకు తగిన సలహాలు సూచనలు చేస్తూ పండుగను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో నిమజ్జనం వేడుకలు జరుపుకోవాలని సూచించడం జరిగింది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యువకులు అందరూ పోలీసులకు సహకరిస్తూ సమన్వయంతో వ్యవహరించాలన్నారు.

## మార్కండేయనగర్ లడ్డూ రూ.75 వేలు

### వేలంలో లడ్డూను సొంతం చేసుకున్న పగిడిమర్రి ప్రవీణ్ కుమార్



మార్కండేయనగర్ లో లడ్డు ను రూ.75 వేలకు వేలం పాటలో తీసుకున్న పగిడిమర్రి ప్రవీణ్ కుమార్

బుద్వేల్, సెప్టెంబరు 6 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని మార్కండేయ నగర్ లో నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూని రూ.75 వేలకు పగిడిమర్రి ప్రవీణ్ కుమార్ దక్కించు చేసుకున్నారు. వేలం పాటలోఅందరికంటే అధికంగా పాడి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ దేవాలయం కమిటీ అధ్యక్షులు గద్ద కృష్ణ, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ,గద్ద యాదగిరి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్, ప్రధాన కార్యదర్శి, యాదగిరిభాస్కర్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్, స్థానికులు, పెద్దలు మునగపాటి విష్ణు, తిరునగర్ గోపాల్, తిరునగర్ లక్ష్మణ్, వరకాల చందు, లింగం, మల్లేష్, భానుచందర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పత్తి కుంట చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు

## వ్యవసాయ వర్సిటీ సిబ్బందికి 4వ తేదీనే జీతాల చెల్లింపు

### ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య.

బుద్వేల్, సెప్టెంబరు 6 (నమస్తే ఉదయం) కొన్ని వార్తాపత్రికల్లో శనివారం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల సిబ్బందికి జీతాలు ఇంతవరకు ఇవ్వలేదని వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బందికి సెప్టెంబర్ 4వ తేదీనే జీతాలు చెల్లించడమే కాకుండా, పెన్షనర్లకు కూడా పెన్షన్ పూర్తిస్థాయిలో చెల్లించామని ఉపకులపతి ప్రొపెసర్ ఆల్దాస్ జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గత 20 మాసాల నుండి వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బందికి ప్రతినెల మూడో తారీకు లోపు జీతాలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని అలాగే, పెన్షనర్లకు కూడా పెన్షన్ ను గత పది నెలల నుండి ప్రతినెల 1వ తేదీనే చెల్లిస్తున్నట్లు ఉపకులపతి తెలిపారు. సమాజంలో బాధ్యత గల స్థానంలో ఉన్న కొందరు ప్రముఖులు పూర్తిస్థాయి సమాచారం లేకుండా విశ్వవిద్యాలయాల సిబ్బందికి ఉపాధ్యాయ దినోత్సవం ఐన ఐదో తారీకు వచ్చినా కూడా జీవితాలు చెల్లించ లేదంటూ అవాస్తవాలతో కూడిన ప్రకటనలు చేయడం దురదృష్టకరమని ఉపకులపతి ఆవేదన వ్యక్తం చేశారు.

## మండల బెస్ట్ టీచర్ గా రాజేశ్వరి

### వివరాలు వెల్లడించిన మండల విద్యా అధికారి, ఎస్సీ ఎస్టీ కమిషన్ స్టేట్ చైర్మన్



కూకట్ పల్లి, సెప్టెంబర్ 6(నమస్తే ఉదయం) మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాజేశ్వరి ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట్ భూంపల్లి మండల విద్య అధికారి అంజా గౌడ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, అక్బర్ పేట్బి భూంపల్లి మండలం, భూంపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజేశ్వరి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 8 సంవత్సరాలలో పాఠశాలలో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 8 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.

## 3,25,100 రూపాయలకు లడ్డు వేలంలో దక్కించుకున్న

### పట్లోల సింరిత రెడ్డి



లడ్డు వేలం పాటలో దక్కించుకున్న కుటుంబ సభ్యులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్‌లోగల శ్రీ మణికంఠ భక్త సమాజం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం విఘ్నేశ్వరుడి నిమజ్జోత్సవ కార్యక్రమం లో బాగంగా గణనాథుని లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ గణనాథుని లడ్డూను పట్లోల సింరిత రెడ్డి 3,25,100 రూపాయలకు కైవసం చేసుకున్నారు. గణనాథుని లడ్డూను వేలంలో కైవసం చేసుకున్న లిపట్లోల సింరిత రెడ్డి కి 200 గ్రాముల వెండి పళ్ళెం బహుమతిగా సమాజం నిర్వాహకులు అందజేశారు. అలాగే గణనాథుని లడ్డూను వేలంలో కైవసం చేసుకున్న పట్లోల సింరిత రెడ్డికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు శ్రీ మణికంఠ భక్త సమాజం సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## పాతబస్తీలో జలమండలి ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి ప్యాకెట్లు పంపిణీ

### భక్తులకు రెండు లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేసిన జలమండలి అధికారులు



చార్మినార్ వద్ద భక్తులకు మంచినీటి పాకెట్లు అందజేస్తున్న జలమండలి అధికారులు

చార్మినార్, సెప్టెంబర్ 6 (నమస్తే ఉదయం) శ్రీ గణేష్ నిమజ్జనం సందర్భంగా పాత బస్తీలోని చార్మినార్,మదీనా, నయాపుల్, లాల్ దర్వాజా ప్రాంతాల లో జలమండలి ఆధ్వర్యంలో శనివారం రెండు లక్షల యాభై వేల వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చార్మినార్ డివిజన్ వన్ జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్ మాట్లాడుతూ.. పాతబస్తీలో వాటర్ సరాఫర్ లో ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్యాక్రమంలో చలమండలి డి ఓపీ డైరెక్టర్ వినోద్ భార్గవ్, చందూలాల్ బారా దరి వాటర్ వర్క్స్ డీజిఎం అబ్దుల్ హకీమ్,మేనేజర్లు భానుప్రకాష్ రెడ్డి,శశిధర్, కుద్దుష్ పాల్గొన్నారు.

## కొకరివాడిలో వైభవంగా గణేష్ ఉత్సవాలు



చార్మినార్,సెప్టెంబర్6(నమస్తే ఉదయం) పాతబస్తీలోని కోకర్ వాడిలో అత్యంత వైభంగా శ్రీ గణేష్ ఉత్సవాలు ముగిసాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్,ప్రతినిధులు సందీప్, సుర్జీత, సాకేత గౌరవ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా డాక్టర్ దైద కృష్ణ




డాక్టర్ దైద కృష్ణకు ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ సర్టిఫికెట్

### సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ కృష్ణ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6(నమస్తే ఉదయం) పి.వి. నరసింహారావు వైద్య విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న డాక్టర్ దైద కృష్ణ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్నారు. శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ కృష్ణ ఉత్తమ అవార్డు అందుకున్నారు. డాక్టర్ కృష్ణ పశువైద్య విశ్వవిద్యాలయంలో 20 సంవత్సరాలుగా బోధన, పరిశోధన విభాగాలలో ఉత్తమ సేవలు అందించారు. డాక్టర్ కృష్ణ సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి 2025 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. రాజేంద్రనగర్ లోని కోళ్ల పరిశోధన సంస్థ లో డాక్టర్ దైద కృష్ణ పనిచేస్తున్నారు. విశ్వవిద్యాలయం వైద్యంసులర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్, రిజిస్ట్రార్ డాక్టర్. శరత్ చంద్ర, యూనివర్సిటీ అధికారులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ కృష్ణ



లక్ష్మీ గూడ హౌసింగ్ బోర్డు కాలనీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డును వేలం పాటలో రూ.1, 56,000 లకు దక్కించుకున్న అక్షర స్కూల్ యాజమాన్యం డి రమేష్ ముదిరాజ్, టి కరుణాకర్ లు



పత్తి కుంట లో నిమజ్జనానికి వచ్చిన గణనాధుని వద్ద గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, ఈ వేణు గోపాల్, మల్లేష్ చారి, లక్ష్మీ నారాయణ , వెంకటరమణ, స్వామీ, రఘుమా రెడ్డి తదితరులు

## బాబుల్ రెడ్డి నగర్‌లో 555555 రూపాయలు పలికిన లంబోదరుడు లడ్డు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో మహారాజ్ మండపం శ్రీ గణనాథుడి లడ్డు వేలం పాట 5,55,5,55/-రూపాయలు పలికింది. ఈ ఈ లడ్డున బస్తీ వాసులైన బండారు శ్రీనివాస్ కైవసం చేసుకున్నాడు . ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వర్ రెడ్డి మండపం వద్ద లడ్డు వేలం పాట 71 వేలు పలికింది. ఈ వేలం పాటలువిసాయి కిరణ్ కైవసం చేసుకున్నాడు. తీరంగాయూత్అసోసియేషన్ వేలం పాటలో 71,500 రూపాయలకు ఓరుగంటి మల్లేష్ గుప్తా కైవసం చేసుకున్నారు.




## రికార్డు ధర పలికిన అత్తాపూర్ గణేష్ లడ్డు



లడ్డు దక్కించుకున్న భూపాల్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు

బుద్వేల్, సెప్టెంబరు 6 (నమస్తే ఉదయం) : అత్తాపూర్ అత్యంత పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" గణేశ్ లడ్డు ప్రసాదం లడ్డూని గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి రూ . 12లక్షల 51 వేలకు దక్కించుకున్నారు. వేలం పాటలో గత రికార్డ్ ని బీట్ చేశారు. గత ఏడాది కంటే.. ఈసారి రూ.1 లక్ష 35000 రూపాయలు అదనంగా వేలంలో లడ్డూ ధర పలికింది. అత్తాపూర్ లో లడ్డూ వేలంలో ఇదే రికార్డ్. లడ్డూ ప్రసాదం వేలం హెూరాహెూరీగా సాగింది. దాదాపు 50 మంది సభ్యులు వేలంపాటలో పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ప్రశాంతంగా వినాయక నిమజ్జనాలు



రాజేంద్రనగర్ పత్తి కుంటలో వినాయక నిమజ్జనాలు

బుద్వేల్, సెప్టెంబరు 6 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో శనివారం వినాయక నిమజ్జ నోత్సవాలు ఘణంగా జరిగాయి. రాజేంద్రనగర్ పట్టుకుంట, మైలార్ దేవుపల్లి పల్లె చెరువు, మీరాలం చెరువు లలో శనివారం నిమజ్జనాలు జరిగాయి. గురువారం నాటికి పత్తి కుంటలో 2, 320 విగ్రహాలు నిమజ్జనం జరుగగా, వాటిలో మూడు ఫీట్ల లోపు 1800 లు, మూడు ఫీట్ల కంటే పైనవి 520 వినాయకులు ఉన్నాయి. శుక్రవారం, శనివారాలలో 100 వరకు విగ్రహాలు నిమజ్జనం చేశారు. రాజేంద్ర నగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్ , మైలార్ దేవుపల్లి, అత్తాపూర్ ఇన్స్పెక్టర్లు క్యాస్ట్రో, నరేందర్, నాగేశ్వర్ రావులు బందోబస్తును పర్యవేక్షించారు. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి అన్ని ఏర్పాట్లు సజావుగా ఉండేటట్లు చర్యలు తీసుకున్నారు. విద్యుత్, జలమండలి, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగాల అధికారులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్‌తో పాటు నాయకులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.







రాజేంద్రనగర్ సర్కిల్ లో వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు నారగూడెం మల్లారెడ్డి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733